Govt Degree College Bhadrachalam

NAAC Criteria 7

Point 7.1.9- Constitutional Obligations.

Independence Day Celebrations


1) Celebration of 73th Independence Day 2020 year for the year 2020-21



2) Gandhi jayanthi on October 2,2020



3) Voters Day Celebrations





# ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడాలి:

**భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే:** ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లకుండా చూడాలని, తప్పులేమైనా జరిగితే ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసుకోబడతాయని భద్రాచలం సబ్‌కలెక్టర్ భవేశ్‌మిశ్రా పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నియోజకవర్గ తహసీల్దార్లు, బీఎల్‌వోలతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 17 నుంచి 25 వరకూ ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్లను చేర్చడం, తప్పులు ఒప్పుల సవరణలు చేయాలని, 18 నుంచి ఇంటింటి తిరిగి సర్వే చేపట్టాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాలో తప్పులేమీ లేకుండా చూడాల్సిన బాధ్యత తహసీల్దార్లపైనే ఉందన్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐదు మండలాల ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలకు అవగాహన కల్పించారు.

చర్లలో ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ

బీఎల్‌వోలతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ భవేశ్‌మిశ్రా

**భద్రాచలం అంబేడ్కర్‌సెంటర్, న్యూస్‌టుడే:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపల్ భద్రయ్య అధ్యక్షతన విద్యార్థులకు ఓటు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు పీవీ.రామకృష్ణ విద్యార్థులకు ఓటు వినియోగం, ఆవశ్యకత, దరఖాస్తు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మండల విద్యాధికారి సమ్మయ్య, ఎంపీడీవో రమాదేవి, ఈవోఆర్డీ వెంకటలక్ష్మి, రెవెన్యూ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. భద్రాచలం గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రసాద్ అధ్యక్షతన కళాశాల విద్యార్థినులకు ఓటు హక్కు, దాని ప్రాధాన్యతపై ఎంపీడీవో రమాదేవి అవగాహన కల్పించారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దారు రామకృష్ణ

**చర్ల, న్యూస్‌టుడే:** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుపై ప్రతిఒక్కరూ చైతన్యం కలిగి ఉండాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు తెలిపారు. చర్లలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి విద్యార్థులు ఓటు నమోదుపై చైతన్య ర్యాలీ నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఈ నెల 25 లోగా ఓటర్లుగా

## కళాశాల విద్యార్థుల ర్యాలీ

**అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే:** భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులతో ఓటర్ల అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీలో మండల విద్యాశాఖాధికారి సమ్మయ్య, ఎంపీడీవో రమాదేవి, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఎంపీడీవో రమాదేవి మాట్లాడుతూ... జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ఓటరు అవగాహన ర్యాలీ చేశామన్నారు. సుమారు 300 మంది విద్యార్థులతో కళాశాల నుంచి పెద్ద ఎత్తున ర్యాలీ స్థానిక అంబేడ్కర్ సెంటర్ వరకు సాగింది. అక్కడ విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. అధ్యాపకులు రవి వర్ధన్, అనురాధ, సుజాత, కిరణ్, విద్యార్థులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ సెంటర్: ర్యాలీ ప్రారంభిస్తున్న అధికారులు, అధ్యాపకులు




భద్రాచలం: ప్రధాన రహదారిలో విద్యార్థుల ప్రదర్శన

## ఓటు విలువ తెలుసుకో...

**భద్రాచలం, భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే:** ఓటు హక్కును వంద శాతం సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖులు పిలుపునిచ్చారు. 'ఈనాడు-ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలంలో నిర్వహించిన ఓటు చైతన్య ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. పలు విద్యాలయాల నిర్వాహకులు చొరవ తీసుకుని తమ విద్యార్థులతో చైతన్యవంతమైన నినాదాలు చేయించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి జూనియర్ కళాశాల మీదుగా మార్కెట్ గుండా ప్రధాన వీధుల్లో 1500 మంది విద్యార్థులు కదిలారు. దాదాపు ఒక కిలోమీటరు పొడవున రేపటి ఓటరులు కదిలివచ్చారు. అంబేడ్కర్ కూడలికి చేరుకుని మానవ హారం ఏర్పాటు చేశారు. అక్కడ ఎంపీడీవో పురుషోత్తం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భద్రయ్య, అధ్యాపకులు అనురాధ, ఆనంద్, ఖుర్షీద్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ, సిద్ధార్థ వొకేషనల్ కళాశాల నిర్వాహకులు ఎం శ్రీనివాసరావు నేతృత్వంలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులు రవివర్ధన్, కిరణ్‌కుమార్, రాంబాబు, సోమేశ్, వరప్రసాద్, ప్రభుత్వ పాఠశాల నుంచి కుటుంబరావు, రామచంద్రరావు, బాసు, స్వర్ణలత, కామేశ్వరి, సరోజిని, సరిత, పుష్పలత, ధారవి పాల్గొన్నారు.



భద్రాచలం: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రముఖులు

## చైతన్య ప్రదర్శన



4) Constitutional Day 2018-19



5) Consumer Day Celebrations on 15-03-2019







GOVERNMENT DEGREE & P.G. COLLEGE
BHADRACHALAM
DEPARTMENT OF COMMERCE
INTER
NATIONAL CONSUMER DAY
KIRANA SHOP
MEDICAL SHOP

6) Ambedkar Jayanthi Celebrations

